విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 1, ఫిబ్రవరి 2025

విద్యుదాఘాతానికి వ్యక్తి మృతి

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: మండలంలోని సోమలాపురం రైల్వే స్టేషన్ వద్ద ఉన్న కర్మగారానికి మండల వ్యాప్తంగా టిప్పర్ల ద్వారా సరుకు వెళ్తుంటుంది. శుక్రవారం ఉదయం రాయదుర్గం మండలం కదిరంపల్లి గ్రామానికి చెందిన సైఫుల్ల (31) అనే వ్యక్తి తన టిప్పర్‌కు గ్రీస్ పెడదామని జాకీ ఎత్తుతుండగా, లెవెన్ కె.వి విద్యుదాఘాతం సంభవించి సైఫుల్ల తీవ్రంగా గాయపడ్డాడు. క్షతగాత్రుడిని తోటి కూలీలు పక్కకు నెట్టివేశారు. అప్పటికే తీవ్రంగా గాయాలతో ఉన్న సైఫుల్లాను రాయదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మార్గమధ్యలో మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి , వీఆర్వో వినయ్ కుమార్ రెడ్డి ఘటన స్థలిని పరిశీలించారు.

సీపీఐ కార్యకర్త కుమార్తె వివాహానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-కణేకల్లు: కనేకల్ గ్రామంలో శుక్రవారం సిపిఐ పార్టీ కార్యకర్త ఈ,హాస్సేన్ కుమార్తె వివాహానికి కనేకల్ సిపిఐ పార్టీ అనుబంధ ఆల్ ఇండియా ఏ తంజుమే ఇన్సాఫ్ ఆఫ్ కమిటీ సంస్థ సభ్యులు సిపిఐ పార్టీ నాయకులు ద్వారా నుండి అసెన్ కుమార్తె వివాహానికి ఆర్థిక సాయం అందజేశారు.

బీసీ కార్పొరేషన్ రుణాలు మంజూరు చేయాలి

విశాలాంధ్ర-గుంతకల్లు: బీసీ కార్పొరేషన్ రుణాలు మంజూరు చేయాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్యజిల్లా కార్యదర్శి పద్మావతి అన్నారు. శుక్రవారం గుంతకల్‌లో ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య ఆఫీసులో శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ బీసీ కార్పొరేషన్ లోన్లు 150 మంజూరైనవి హర్షించదగ్గ విషయం గుంతకల్ పట్టణంలో 1, 50,000 మంది జనాభా ఉంటే 150 కార్పొరేషన్ లోన్ మంజూరైనవి ఇది ఎంతవరకు సమంజసం అన్నారు. కూటమి ప్రభుత్వం అనుచరులకు ఇచ్చి నిరుపేదలకు ఇవ్వకుండా అన్యాయం చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా పట్టణంలో సర్వే చేయించి యువకులకు 500 మహిళలకు 500 కనీసం 1000 మందికి బీసీ కార్పొరేషన్ లోన్లు ఇవ్వాలని, లేకుంటే మున్సిపల్ ఆఫీస్ ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో గుంతకల్ నియోజకవర్గం అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మి మమ దాదు, మాజీ శివమ్మ రాజి తదితరులు పాల్గొన్నారు

శనిగలగూడూరు గ్రామ నివాసికి డాక్టరేట్ ప్రదానం

విశాలాంధ్ర-తాడిపత్రి: పుట్లూరు మండలం శనిగల గూడూరు గ్రామానికి చెందిన మెకానికల్ ఇంజనీ రింగ్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్ అంగడి శేషప్ప పీహెచ్డి (డాక్టరేట్)పట్టా పొందినట్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనిగల గూడూరు గ్రామంలో అంగడి దొరస్వామి, ముత్యాలమ్మ దంపతుల పుత్రుడైన అంగడి శేషప్ప జేఎన్టీయూహెచ్ మెకానికల్ ఇంజనీరింగ్ ఆచార్యుడు బి.ఆంజనేయ ప్రసాద్ పర్యవేక్షణలో మెకానికల్ ఇంజనీరింగ్లో ఇన్విటిగేషన్ అఫ్ మెకానికల్ క్యారెక్టరిస్టిక్స్ అఫ్ ఏఎల్ 7075 మెటల్ మాట్రిక్స్ కంపోజిట్స్ యుసింగ్ ఏఎల్ 2-3 అండ్ ఎస్ఐసి నానో ఫిల్లర్ మెటీరిల్స్ అను అంశంలో జేఎన్టీయూహెచ్ యూని వర్సిటీ డాక్టరేట్ పొందినందుకు గర్విస్తున్నానని అన్నారు.

ఆటో డ్రైవర్లకు డ్రైవింగ్ లైసెన్స్ ఆర్‌సి తప్పనిసరి..

విశాలాంధ్ర-శింగనమల : మండల కేంద్రంలోని ఆటో డ్రైవర్లు డ్రైవింగ్ లైసెన్సు, ఆర్‌సి, ఇన్సూరెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలని సిఐ కౌలుట్లయ్య ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఆటో డ్రైవర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ కౌలుట్లయ్య మాట్లాడుతూ గతంలో ఏమైనా అపరాధాలు ఉంటే గ్రామ సచివాలయంలో కట్టుకుంటే తక్కువ ఉంటుందని, మీ సేవలో కట్టుకుంటే ఎక్కువ మొత్తం చెల్లించాల్సి ఉంటుందని, వీటన్నిటినీ పరిగణలోకి తీసుకొని రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించాలని డ్రైవింగ్ లైసెన్స్ లేనివారు మా సిబ్బందిని సంప్రదించి పేర్లు నమోదు చేసుకుంటే డ్రైవింగ్ లైసెన్స్ వచ్చే విధంగా చర్య లుతీసుకుంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ చిదంబరప్ప, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గుత్తిలో లియో గ్యాస్ సిలిండర్ల షోరూం ప్రారంభం

విశాలాంధ్ర-గుత్తి : పట్టణం అనంతపురం రోడ్డు పెట్రోల్ బంక్ వద్ద గల మేఘన గ్యాస్ ఏజెన్సీ, నిర్వాహకులు ఆకుల శ్రీనివాసులు ఆధ్వర్యంలో శుక్రవారం లియో గ్యాస్ సిలిండర్ల షోరూం ను ప్రారంభించారు. ముందుగా షోరూం నిర్వాహకులు ఆకుల శ్రీనివాసులు అధ్యక్షతన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్యాస్ ఏజెన్సీ నిర్వాకుడు ఆకుల శ్రీనివాసులు మాట్లాడుతూ మేఘన గ్యాస్ ఏజెన్సీ ద్వారా డొమెస్టిక్ కమర్షియల్ లియో గ్యాస్ షోరూమ్‌ను ప్రారంభించమన్నారు తద్వారా ప్రజలందరికీ 24 గంటలు సేవలు అందిస్తామని, నిరీక్షణ లేకుండా కొత్త కనెక్షన్ ఇవ్వబడునని, పూర్తిగా సురక్షితమని, సరైన పరిమాణం సరైన నాణ్యత సత్వర సేవ ఈ దుకాణం వద్ద గలదని ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల బంద్ విజయవంతం

- నారాయణ విద్యాసంస్థల యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి
- ఫీజుల దోపిడీని అరికట్టాలి
- ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు

విశాలాంధ్ర-అనంతపురం క్రైం : ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం ప్రైవేట్ విద్యాసంస్థల బంద్‌ను విజయవంతంగా నిర్వహించారు. వారం రోజుల క్రితం నారాయణ జూ.కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి భవనం పైకెక్కి దూకి ఆత్మహత్య చేసుకొని మరణిస్తే ఇంతవరకు పోలీస్ యంత్రాంగం నారాయణ కళాశాల యాజమాన్యాల పైన కేసులు నమోదు చేయకుండా ఉండడం వెనుక అంతర్యం ఏమేమిటని ప్రశ్నించారు. మంత్రి నారాయణ కళాశాల కాబట్టే వెనుకంజ వేస్తున్నారని ఆరోపించారు. ఆర్‌ఐఓ వెంటకరమణ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి సంఘటన ఎందుకు జరిగిందని తెలపలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా తన క్యాబినెట్ మినిస్టర్ అనేది పక్కన పెట్టేసి విద్యార్థి మృతికి కారణమైన నారాయణ కళాశాల యాజమాన్యం పైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని పేర్కొన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే త్వరలో చలో విజయవాడ కార్యక్రమానికి పిలుపునిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి పరమేష్, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర కార్యదర్శి నరేష్, ఏఐఎస్బి జిల్లా కార్యదర్శి పృథ్వి, బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ విద్యార్థి సమైక్య రాష్ట్ర కార్యదర్శి సురేష్ యాదవ్, వైయస్సార్ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్, వివిఎస్‌ఐవి రాష్ట్ర కార్యదర్శి వినోద్ కుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు వంశీ, చందు, మంజు, నాని, సమీర్, సాయి, కార్తీక్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు సిద్దు, సోము, చంద్ర, సాయి పాల్గొన్నారు.

విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయాలి

విశాలాంధ్ర-రాయదుర్గం టౌన్ : విద్యార్థి సంఘాలు శుక్రవారం రాయదుర్గంలో ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల బంద్ తలపెట్టాయి. ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఆంజనేయులు, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు బంగి శివ, ఎన్ఎస్‌యుఐ జిల్లా నాయకులు అనిల్‌కుమార్‌లు మాట్లాడుతూ. విద్యార్థి మరణించి వారం గడుస్తున్న నారాయణ కళాశాల వైపు కన్నెత్తి చూడకుండా విచారణ జరపకుండా తమ కార్యాలయానికి ముడుపులు అందితే చాలు విద్యార్థుల ప్రాణాలు ఎటు పోయినా మాకు పరవాలేదు అన్న రీతిలో జిల్లా ఆర్ఐఓ వెంకటరమణ నాయక్ వ్యవహరిస్తున్నారని మండి పడ్డారు. తక్షణమే నారాయణ కళాశాల యాజమాన్యుల పైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని పేర్కొన్నారు. ఈ సంఘటన పైన త్వరలో చలో విజయవాడ కార్యక్రమానికి కూడా పిలుపునిస్తామని హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు రాజు, తరుణ్, వంశీ, మున్నా, సచిన్, కార్తీక్, పవన్, పుష్ప, ఎస్ఎఫ్ఐ నాయకులు వంశీ, వలి, దేవరాజ్, అనిల్, లక్ష్మన్న, గణేష్, ఎన్ఎస్‌యుఐ నాయకులు జోసెఫ్, మంజు, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ, ఎంజిఎన్ఆర్ఈజిఎ నిధులతో చేపట్టే పనులు చేపట్టాలి

ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ

విశాలాంధ్ర-అనంతపురం: ఎంపీ, ఎంజిఎన్ఆర్ఈజివి పథకం నిధులతో చేపట్టే పనులు త్వరగా పూర్తి చేయాలని అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ అధికారులకు సూచించారు. శుక్రవారం నగరంలోని పెన్నార్ భవనంలో ఉన్న జిల్లా ప్రణాళిక కార్యాలయంలో ఎంపీ ల్యాండ్స్‌పై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ జిల్లాలో ఎంపీ నిధులను, ఎంజిఎన్ఆర్ఇ ప్రజలకు ఉపయోగపడే పనులు గుర్తించాలని, పనులు త్వరగా నాణ్యతగా చేయాలన్నారు. ప్రజలకు అవసరమైన పనులను గుర్తించి తన దృష్టికి తీసుకువస్తే జిల్లా అధికారులకు తెలియజేసి, వాటికి నిధులు వచ్చేటట్లు చేసి సకాలంలో పనులు పూర్తీ చేయడానికి ఇంజనీర్లు సహాయ సహకారాలు అందించాలన్నారు. పనులను సరైన సమయంలో పూర్తి చేసి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని అనంతపురం తెలియజేశారు. ప్రభుత్వ ఆసుపత్రికి ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తున్నామని, పనులు చక్కగా చేయించాలని ఇంజనీర్లకు సూచించారు. జిల్లా ఉన్నత అధికారులకు, స్థానిక ఎమ్మెల్యేలకు ఎంపీలకు, సంబంధిత శాఖామాత్యులకు, ప్రారంభోత్సవ కార్యక్రమాలకి ఆహ్వానించి వారికి తగిన ప్రోటోకాల్ పాటించి జిల్లా అభివృద్ధికి పాటుపడాలని, అలసత్వం ఉండరాదన్నారు ముఖ్య ప్రణాళిక అధికారి అశోక్ కుమార్ మాట్లాడుతూ పనులు పూర్తయిన వెంటనే పేమెంట్‌కి బిల్లులు పెట్టాలని, అన్నారు. సమావేశంలో ఇంజనీరింగ్ విభాగం అధికారులు, జిల్లా పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ, జిల్లా గ్రామీణ మరియు పట్టణ నీటి సరఫరా శాఖ జిల్లా మున్సిపల్ కమిషనర్ మరియు ఇంజనీర్స్, ఎంపీఎంసీడీసీ శాఖ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్, డిప్యూటీ ఇంజనీర్స్ పాల్గొన్నారు.

5న జరిగే ఫీజు పోరు'ను విజయవంతం చేయండి

వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- అనంతపురం: కూటమి ప్రభుత్వంలో అన్యాయానికి గురవుతున్న విద్యార్థులకు అండగా ఉండేందుకు ఫిబ్రవరి 5న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టనున్న 'ఫీజు పోరు'ను విజయవంతం చేయాలని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో పోరు'కు సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా అనంత మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో ప్రతి త్రైమాసికానికి ఒకసారి విద్యార్థుల ఫీజులను విడుదల చేసేవారని గుర్తు చేశారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 నెలలు కావస్తున్నా ఒక్క రూపాయి కూడా చెల్లించలేదని విమర్శించారు. తాజాగా ఫీజులు చెల్లించాలని కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులపై ఒత్తిడి తెస్తున్నారని తెలిపారు. లేకపోతే పరీక్షలకు సైతం అనుమతించేది లేదని తేల్చిచెబుతున్నారన్నారు. దీంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నా రన్నారు. కొన్ని చోట్ల ఫీజుల ఒత్తిడి తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకుంటున్న పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి తరుణంలోనే విద్యార్థులకు తోడుగా ఉండేందుకు 'ఫీజు పోరు' నిర్వహించనున్నట్లు చెప్పారు. రూ.3900 కోట్ల బకాయిలను విడుదల చేయాలని డిమాండు చేశారు. జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, వైసీపీ శ్రేణులు 'ఫీజుపోరు'లో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

హనుమద్ క్షేత్రాన్ని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతాం

-ఎమ్మెల్యే పరిటాల సునీత, ఎంపీ అంబికా

విశాలాంధ్ర-రాప్తాడు : మండలంలోని హంపాపురం సమీపంలో ఉన్న మౌనగిరి హనుమద్ క్షేత్రాన్ని పర్యాటక క్షేత్రంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే పరిటాల సునీత, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ అన్నారు. గురువారం దక్షిణ భారతదేశంలోనే 39 అడుగుల ఎత్తైన ఏకశిలా ఆంజనేయ స్వామి విగ్రహం ఎదురుగా రూ.20లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే సునీతతో పాటు ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ దంపతులు సాంప్రదాయబద్ధంగా శుక్రవారం ఈశ్వరయ్య స్వామి, మధుతో కలిసి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. అనంతరం వారు మౌనగిరి ఆంజనేయస్వామిని దర్శించుకున్న ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో కన్వీనర్ పంపు కొండప్ప, ప్రధాన కార్యదర్శి దగ్గుబాటి శీనా, ఎంపీటీసీ మోదుపల్లి రవి, నంబూరు రమణ, ఫీల్డ్ అసిస్టెంట్ నంబూరి మధు, ప్రతాప్, యోగేంద్ర, అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు నిర్మించి ఇవ్వాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్

విశాలాంధ్ర-రాయదుర్గం టౌన్: సీపీఐ జిల్లా నాయకులు పట్టణంలోని మొలకమూర్ రోడ్, గాంధీ నగర్ ,కనేకల్ రోడ్డు తదితర ప్రాంతాలకు వెళ్లి ఇల్లు లేని నిరుపేదల సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి జాఫర్ మాట్లాడుతూ. రాష్ట్ర వ్యాప్తంగా నెలకొన్న ఇళ్ల స్థలాల సమస్యలపై వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఎన్నికల అనంతరం ఇచ్చిన హామీలను పూర్తిగా అమలుపరిచి, లబ్ధిదారులకు ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. వైసిపి పార్టీ చేసిన తప్పిదాల వల్ల ప్రజలు ఇప్పటికీ ఇబ్బంది పడుతున్నారన్నారు. అదే తప్పు ప్రస్తుత కుటమి ప్రభుత్వం చేయకుండా ప్రజలను అన్ని రకాలుగా ఆదుకునే దిశగా అడుగుల వేయాలని కోరారు. లేనిపక్షంలో మీ పార్టీ పైన కూడా దశలవారీగా ఉద్యమాలు చేయడానికి రాష్ట్రవ్యాప్తంగా శ్రీకారం చుట్టడానికి సీపీఐ ముందుంటుందన్నారు. త్వరిత గతిన ఇళ్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కేశవరెడ్డి, సిపిఐ తాలూకా కార్యదర్శి నాగార్జున, ఏఐవైఎఫ్ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి కోట్రెష్, ఏపీ రైతు సంఘం తాలూక కార్యదర్శి తిప్పేస్వామి, ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి అంజి , నాయకులు దుర్గన్న, కుమార్, నాగయ్య ,నాగరాజు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

1000 బీసీ రుణాలు మంజూరు చేయాలి

ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో గుంతకల్ మున్సిపల్ కమిషనర్‌కి వినతి

విశాలాంధ్ర-గుంతకల్లు: గుంతకల్ పట్టణంలో బీసీ కార్పొరేషన్ 117 మంజూరయ్యాయి.. నిరుద్యోగ యువత గుంతకల్లులో ఎక్కువగా ఉంది అందుకే 1000 బీసీ కార్పొరేషన్ రుణాలు మంజూరు చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం మున్సిపల్ కమిషనర్‌కి వినతిపత్రం ఇచ్చారు అనంతరం వంశీకృష్ణ మాట్లాడుతూ ఐదు సంవత్సరాలుగా కార్పొరేషన్ రుణాలు లేవు.. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగులకు ఉపాధి కలిగేటట్టు బీసీ కార్పొరేషన్ రుణాలు మంజూరు చేశారు ఇది నిరుద్యోగులకు మంచిదే.. ఉపాధి కూడా యువతకు దొరుకుతుంది కానీ జనాభా 150000 ఉన్న పట్టణంలో కేవలం 117 బిసి కార్పొరేషన్ రుణాలు మంజూరు చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం కాబట్టి 1000 మంది యువతను ఆదుకోవడానికి రుణాలు ఇవ్వాలని కోరారు. అలాగే అట్టడుగున ఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ కార్పొరేషన్ రుణాలు వెంటనే మంజూరు చేయాలని ఏఐవైఎఫ్‌గా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ, అధ్యక్ష, కార్యదర్శులు యశ్వంత్ ఎన్ వేణుగోపాల్ పట్టణ ఉపాధ్యక్షులు సాయి పునీత్ పట్ట నాయకులు భార్గవ్ నందు పాల్గొన్నారు.

మైన్స్ టిప్పర్‌లో షార్ట్ సర్క్యూట్‌తో మృతి చెందిన మహమ్మద్ సైఫుల్ల కుటుంబాన్ని ఆదుకోవాలి

సిపిఐ అనంతపురం జిల్లా కార్యదర్శి జాఫర్

విశాలాంధ్ర-రాయదుర్గం టౌన్ : సోమలాపురం సమీపంలో మహేష్ టిప్పర్ షార్ట్ సర్క్యూటై మృతి చెందిన మమ్మద్ కుటుంబాన్ని సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని పరామర్శించారు. రాయదుర్గం నియోజకవర్గం హీరేహాళ్ మండలం సోమలాపురం గ్రామ పరిసర ప్రాంతంలో గూడ్స్ రైలు ద్వార మెయిన్స్ రాయి ఎగుమతి దిగుమతులు జరుగుతున్నాయి. అక్కడ టిప్పర్‌కు గ్రీస్ కొట్టే సందర్భంలో ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్లు తగలడంతో అక్కడికక్కడే వాహనం దగ్ధమై మహమ్మద్ సైపుల్ల వాహనంలోనే మృతి చెందారన్నారు. సిపిఐ బృందం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి వెళ్లి మృతదేహాన్ని పరిశీలించిన అనంతరం ఆ కుటుంబానికి భరోసా ఇచ్చి ధైర్యం చెప్పడం జరిగిందన్నారు. ఇంత జరుగుతున్న చుట్టుపక్క పరిసర ప్రాంతాల ప్రజలు గాని, మైన్స్ ఏజెన్సీ యాజమాన్యం గాని, ఆ యువకుడుని కాపాడడంలో పూర్తిగా విఫలం చెందారన్నారు. వీడియోలు తీస్తూ నిలబడ్డారే తప్ప రక్షించడంలో ఏమాత్రం కూడా ప్రయత్నించని పరిస్థితి లేదన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో మెయిన్స్ పరిసర ప్రాంతాల్లో కొన్ని పనులు నిర్వహిస్తున్నప్పుడు అక్కడ కార్మికులను అయితే నేమి, ప్రజలు అయితే నేమి కాపాడడంలో మెయిన్స్ ఏజెన్సీ సెక్యూరిటీ లేకపోవడం దారుణమన్నారు. అకస్మాత్తుగా హాస్పిటల్స్ పరిసర ప్రాంతాలకు తీసుకెళ్లే వాహనాలు లేకపోవడం, భద్రతలు పాటించకుండా నిర్లక్ష్యంగా మైన్స్ ఏజెన్సీ నిర్వహించడం దుర్మార్గం అన్నారు. దాని నుంచి వచ్చే ఆదాయాన్ని చూస్తున్నారే గాని కార్మికుల మౌలిక సదుపాయాలు చూడడంలో పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఇలాంటి ఘటనలు మళ్ళీ పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత మెయిన్స్ ఏజెన్సీ కు ఉందిన్నారు. తక్షణమే ఆ కుటుంబానికి కోటి రూపాయల పరిహారం అందజేయాలని కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ రాయదుర్గం తాలూకా కార్యదర్శి నాగార్జున, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కేశవరెడ్డి, ఏఐవైఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్షులు కోట్రెష్, ఏపీ రైతు సంఘం తాలూక కార్యదర్శి తిప్పేస్వామి, నాయకులు దుర్గన్న, కుమార్, నాగయ్య, హనుమంతు, నాగరాజు పాల్గొన్నారు.

5న జరిగే ఫీజు పోరు'ను విజయవంతం చేయండి

వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: కూటమి ప్రభుత్వంలో అన్యాయానికి గురవుతున్న విద్యార్థులకు అండగా ఉండేందుకు ఫిబ్రవరి 5న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టనున్న 'ఫీజు పోరు'ను విజయవంతం చేయాలని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో పోరు'కు సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో ప్రతి త్రైమాసికానికి ఒకసారి విద్యార్థుల ఫీజులను విడుదల చేసేవారని గుర్తు చేశారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 నెలలు కావస్తున్నా ఒక్క రూపాయి కూడా చెల్లించలేదని విమర్శించారు. తాజాగా ఫీజులు చెల్లించాలని కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులపై ఒత్తిడి తెస్తున్నారని తెలిపారు. లేకపోతే పరీక్షలకు సైతం అనుమతించేది లేదని తేల్చి చెబుతున్నారన్నారు. దీంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నా రన్నారు. కొన్ని చోట్ల ఫీజుల ఒత్తిడి తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకుంటున్న పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి తరుణంలోనే విద్యార్థులకు తోడుగా ఉండేందుకు 'ఫీజు పోరు' నిర్వహించనున్నట్లు చెప్పారు. రూ.3900 కోట్ల బకాయిలను విడుదల చేయాలని డిమాండు చేశారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు 'ఫీజుపోరు'లో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

సూపర్ సిక్స్‌పై చేతులెత్తేసిన చంద్రబాబు

విశాలాంధ్ర-ఉరవకొండ: ఎన్నికల హామీలలో భాగంగా ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతులెత్తేసారని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక వైసీపీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తనకు ఎంతో అనుభవం ఉందని సంపద సృష్టించి సంక్షేమ పథకాలు అమలు చేస్తానని గొప్పలు చెప్పిన చంద్రబాబు నాయుడు అప్పులు పేరుతో తప్పించుకోవడానికి కొత్త ఎత్తుగడలు వేస్తున్నారని ఆరోపించారు. తల్లికి వందనం, ఫీజు రియంబర్స్మెంట్, రైతు భరోసా, మహిళలకు 1500 రూపాయలు ఇచ్చే పథకాలను అమలు చేయకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారన్నారు. చంద్రబాబు నాయుడుపై ఉన్న అవినీతి కేసులు నుంచి బయటపడడానికి అధికారులపై తీవ్ర ఒత్తిడి తీసుకొస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో మద్యం, ఇసుక, జూదుగ్రహాలు, బార్లు పేరుతో ప్రజలను విచ్చలవిడిగా దోచుకుంటున్నారని ఆరోపించారు. పార్టీ సీనియర్ నాయకులు మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని లక్ష్యంగా చేసుకుని కేసులు నమోదు చేసి విచారణ పేరుతో ఇబ్బందులు కలిగిస్తున్నారని ఆరోపించారు.

గర్భిణీలకు ఉచిత అన్నదానం..

విశాలాంధ్ర-గుత్తి: పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో శుక్రవారం గుంతకల్ నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తల్లి శారదమ్మ, గుమ్మనూరు నారాయణస్వామి భార్య త్రివేణి జ్ఞాపకార్థకంగా ప్రతి శుక్రవారం గుత్తి పట్టణం ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు ఉచిత భోజనం కార్యక్రమం ఏర్పాటు చేశారు. మూడు వారాలుగా ప్రభుత్వ ఆసుపత్రిలో సిసి రోడ్డు వర్క్ జరుగుతుండడం వల్ల ఉచిత ఆహారాన్ని అందించలేకపోయామన్నారు. ముఖ్య అతిథి గుత్తి మండలం టీడీపీ ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ గర్భిణీ స్త్రీలకు భోజనం అందించారు.

ప్రముఖ రచయిత పామిరెడ్డికి సత్కారం

విశాలాంధ్ర - అనంతపురం రూరల్ : అనంతపురం కు చెందిన శ్రీ సాయి డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ పామిరెడ్డి దామోదర్ రెడ్డికి ఇటీవల గిడుగు రామ్మూర్తి జాతీయ పురస్కారం అందుకున్న సందర్భంగా స్థానిక శ్రీ సాయి డిగ్రీ కాలేజీ నందు తెలుగు వెలుగు సాహిత్య సామాజిక సేవా సంస్థ అధ్యక్షులు టివి రెడ్డి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా టివి రెడ్డి మాట్లాడుతూ...హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో గిడుగు రామ్మూర్తి పంతులు ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి రాధా రాణి, ఫౌండేషన్ అధ్యక్షురాలు శాంతి కృష్ణ, నవ్యాంధ్ర రచయితల సంఘం అధ్యక్షులు కళారత్న బిక్కీకృష్ణ చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు. ఈయన సాహిత్య రచనలతో పాటు అనేక సామాజిక సేవ కార్యక్రమాలలో ధాతృత్వం కలిగిన వ్యక్తి అని అన్నారు ఈ కార్యక్రమంలో తెలుగు వెలుగు సంస్థ ప్రధాన కార్యదర్శి ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్ష ,ఉపాధ్యక్షులు.మంచాల. రామకృష్ణారెడ్డి, ఆకుమళ్ళ. రహీం, యం.సాంబశివుడు, కె.సుబ్బరాయుడు, ఈశ్వరయ్య, తదితరులు పాల్గొన్నారు.

7న మహా ప్రదర్శనను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-యాడికి: తాడిపత్రి నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ కో ఇన్చార్జ్ ఎంపీ పుల్లయ్య మాదిగ ఆధ్వర్యంలో యాడికి మండలంలోని వెంగన్నపల్లి, కుప్పాల, నగరూరు మాదిగపల్లెలో పర్యటించి తక్షణమే ఏబిసిడి వర్గీకరణ అమలుపరచాలని హైదరాబాద్లో ఫిబ్రవరి 7 న వేల గొంతులు లక్షల డప్పులు మహా ప్రదర్శనకు పిలుపునిచ్చారు. మాదిగల డప్పుల మోతకు ప్రభుత్వాలు దిగివచ్చి వర్గీకరణ అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎన్,సూర్యుడు మాదిగ యాడికి మండలం ఉపాధ్యక్షులు జి.కుల్లాయప్ప మాదిగ పాల్గొన్నారు.

ఘనంగా పదవీ విరమణ సన్మాన సభ

విశాలాంధ్ర-శింగనమల: శింగనమల మండల ఎంపీడీవోగా గత మూడు సంవత్సరాల నుండి విధులు నిర్వహిస్తున్న ఎంపీడీవో నిర్మల కుమారి శుక్రవారం పదవీ విరమణ పొందడంతో సన్మాన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమం ఎంపీపీ యోగేశ్వరి అధ్యక్షతన నిర్వహించారు, ముఖ్య అతిథులుగా తహసీల్దార్ బ్రహ్మయ్య, నూతన ఎంపీడీవో భాస్కర్‌లు హాజరయ్యారు, వక్తలు మాట్లాడుతూ ఉద్యోగమన్నది కత్తి మీద సాము లాంటిదని, ఒత్తిళ్ళని ఎదుర్కొని, అర్హులైన వారందరికీ తేడా ల్లేకుండా ప్రజలకు సేవ చేశారన్నారు, ఎంపీడీవో నిర్మల కుమారిని ఘనంగా సన్మానించారు,

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 1, ఫిబ్రవరి 2025

ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల బంద్ విజయవంతం

విద్యార్థులపై వేధింపులు ఆపాలి

విశాలాంధ్ర-కదిరి: ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, వైయస్సార్ ఎస్‌యు ఆధ్వర్యంలో చేపట్టిన ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల బంద్ విజయవంతమైందని వారు పేర్కొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులను విద్యా కోసం కళాశాలలకు పంపితే వారి శవాలను అప్పగిస్తున్న నారాయణ కళాశాల యాజమాన్యంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అనంతపురంలో జరిగిన సంఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు.ఉమ్మడి అనంతపూర్ జిల్లాలో ఆర్థిక శాఖ మంత్రి, వైద్య శాఖ మంత్రి, బీసీ శాఖతో కలిపి ముగ్గురు జిల్లాలోనే ఉన్నప్పటికీ నారాయణ జూనియర్ కాలేజీలో విద్యార్థి చనిపోతే ఇంతవరకు ఈ సంఘటనపై నోరు మెదపకుండా ఉండడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్ఐఓ వెంకటరమణ నాయక్ నారాయణ విద్యాసంస్థలు ఇస్తున్న కానుకలకు కక్కుర్తి పడి విద్యార్థుల మృతిపై నోరు మెదపక పోవడం విడ్డురంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు శేషం మహేంద్ర, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బాబ్జాన్, వైయస్సార్ ఎస్ యు చల్లా చంద్రశేఖర్, విద్యార్థి సంఘ నాయకులు గణేష్,అఖిల్, బన్నీ, అరుణ్, శ్రీకాంత్, భాను, సాయికుమార్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర-కొత్తచెరువు: ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులపై వేధింపులు ఆపాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నాగార్జున, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పోతులయ్య, వైయస్సార్ ఎస్‌యు జిల్లా అధ్యక్షులు పురుషోత్తం అన్నారు. శుక్రవారం కొత్తచెరువు నాలుగు రోడ్ల కూడలిలో మోకాళ్ళపై నిరసన చేపట్టారు. ఇటీవల అనంతపురం నారాయణ విద్యాసంస్థలలో ఫీజుల వేధింపుల కారణంగా ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి మరణిస్తే వారం రోజుల నుంచి ఆందోళన కార్యక్రమాలు చేస్తున్నప్పటికీ విద్యాశాఖ అధికారులు, పోలీసు యంత్రాంగం నిర్లక్ష్యంగా ఉన్నారని తెలిపారు. విద్యార్థి సంఘం నాయకులను అరెస్టు చేసి అక్రమ కేసులు బనాయించారని మండిపడ్డారు. ఆయన తండ్రి.. నా కుమారుడు ఫీజు రూపంలోనే మరణించాడని పత్రిక ముఖంగా తెలియజేశారన్నారు. డీఎస్పీ వెంకటేశ్వర్లుకు నారాయణ విద్యాసంస్థలపైన కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేసినా స్పందన లేదన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పవన్‌కుమార్, బుక్కపట్నం మండల కార్యదర్శి ఎస్.విష్ణువర్ధన్ ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి అరుణ్ రెడ్డి. జిల్లా కార్యవర్గ సభ్యుడు హరిప్రసాద్. జిల్లా సహాయ కార్యదర్శి గౌతమ్, నాయకులు పాల్గొన్నారు.

పాఠశాలల పరిరక్షణార్థం ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తాం

: ఎస్టీయూ నాయకులు

విశాలాంధ్ర-నంబులపూలకుంట : పాఠశాలల పరిరక్షణార్థం పరిరక్షణార్థ: ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు హరిప్రసాద్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ సబ్జెక్ట్ టీచర్లతో బోధన అంటూ తీసుకొచ్చిన 117 జీవో వల్ల సమీపంలోని ప్రాథమిక పాఠశాలల నుండి 3, 4, 5 తరగతులను ఉన్నత పాఠశాలలకు తరలించడంతో ప్రాథమిక పాఠశాలలు నిర్వీర్యమవుతున్నా యని ఉద్యోగ సంఘాలు, పిల్లల తల్లిదండ్రులు నుండి వ్యతిరేకత రావడంతో అప్పటి ప్రభుత్వం తాత్కాలికంగా నిలుపుదల చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రత్యామ్నా యంగా తీసుకొస్తున్న సంస్కరణలు 117 జీవోకు మించి ప్రాథమిక పాఠశాలలకు ప్రమాదకరంగా పరిణమిస్తున్నా యన్నారు. ఆదర్శ ప్రాథమిక పాఠశాలల ఏర్పాటు పేరుతో అదే విలీన ప్రక్రియ శరవేగంగా జరుగుతుండడం అన్యాయమన్నారు. ప్రతి పంచాయతీకి ఒక ఆదర్శ ప్రాథమిక పాఠశాలను ఏర్పాటు చేస్తామని, ఆ పాఠశాలకు ఒక కి.మీ లోపు ప్రాథమిక పాఠశాలల నుండి 3,4,5 తరగతులను పిల్లల తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యుల అనుమతితో తరలిస్తామని చెప్పారని, అయితే ఎస్ఎంసి సభ్యులతో చర్చించకుండా విలీన ప్రక్రియ కొనసాగడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ విలీన ప్రక్రియ వలన పంచాయతీ పరిధిలోని ప్రాథమిక పాఠశాలలు 1,2 తరగతులతో కూడిన ఫౌండేషన్ పాఠశాలలుగా మారి, ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మిగులుతాయన్నారు. పంచాయతీలో 45 మంది విద్యార్థులు ఉన్న ప్రతి పాఠశాలను ఆదర్శ ప్రాథమిక పాఠశాలగా ఏర్పాటు చేసి, ప్రతి ఆదర్శ ప్రాథమిక పాఠశాలకు ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయుని నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు రామంజులు జిల్లా కౌన్సిలర్ రమణా నాయక్, శివయ్య, సందీప్, రహీం, షఫీ వెంకట రమణారెడ్డి, రమణయ్య, ముషీర్ అహ్మద్, రామ్మోహన్, లాలూ సాబ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యల పరిష్కారానికి చొరవ చూపండి

విశాలాంధ్ర-అగళి : విద్యుత్ సమస్యలు, లోఓల్టేజ్ సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని సభ్యులు డిమాండ్ చేశారు. శుక్రవారం ఎంపీపీ రేణుక కామరాజు అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. సమావేశానికి విద్యుత్ శాఖ అధికారులు, ఆర్‌టిసి, ఇరిగేషన్, అటవీ శాఖ, సేరికల్చర్, ఉద్యానశాఖ, తదితర శాఖధికారులు హాజరు కాకపోవడంతో సభ్యులు మండిపడ్డారు. జడ్పిటిసి ఉమేష్ ఇనుగలూర్‌లో సబ్ స్టేషన్ నిర్మాణం చేపడతామని, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు నియోజకవర్గ ఇన్చార్జి గుండుమల తిప్పేస్వామి చొరవతో రైతులకు ట్రాన్స్‌ఫార్మర్లు అందిస్తామని చెప్పారు. వ్యవసాయ శాఖ అధికారి శేఖర్ నాయక్ మాట్లాడుతూ 10 లక్షల విలువ చేసే డ్రోన్‌ను 80 శాతం సబ్సిడీతో రైతు సంఘానికి మంజూరు చేస్తామన్నారు. రైతులకు డ్రిప్పు స్ప్రింక్లర్ల మంజూరు నిరంతర ప్రక్రియ అన్నారు. డాక్టర్ మాట్లాడుతూ ఈనెల 11న మంచానికే పరిమితమైన 25 మంది పెన్షన్ దారులను వెరిఫికేషన్ ఉంటుందని తెలిపారు ఏపీవో శివన్న మాట్లాడుతూ కూలీలకు ఉపాధి హామీ పథకం ద్వారా రూ.6 కోట్లు ఖర్చు చేశామని, 41 గోకులం షెడ్‌లో మంజూరు చేయించి నిర్మిస్తున్నామన్నారు ఎంఈఓ చంద్రశేఖర్ నాయుడు మాట్లాడుతూ మండలంలో తొమ్మిది పాఠశాలలను మోడల్ ప్రాథమిక పాఠశాలలుగా ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిపారు. ఇతర ప్రాంతాలకు వెళ్లే విద్యార్థులకు ప్రత్యేక వాహనం సమకూర్చాలని టిడిపి సర్పంచ్ నరసింహ మూర్తి విన్నవించారు.

హెల్ప్ లైన్ ఏర్పాటు

విశాలాంధ్ర-పుట్టపర్తి : జిల్లాలో భూముల రీ సర్వే పైలెట్ ప్రాజెక్టు అమలు అవుతోందని, రైతుల సందేహాల నివృత్తికై కలెక్టరేట్ హెల్ప్ లైన్ నెంబర్ ఏర్పాటు చేశామని జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ నుంచి ఒక ప్రకటన విడుదల చేస్తూ జిల్లాలో 32 గ్రామాల్లో రీ సర్వే ప్రాజెక్టు అమలు అవుతోందన్నారు. ఇబ్బందులు ఏవైనా ఉంటే 9441688647 కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చు అన్నారు.

The Court of The Senior Civil Judge Dharmavaram
OS 122/2018

between: Obireddy died--------plaintiffs
LRS & Others
v/s
Balam Narayana Reddy & Others ---------defendents

D29) B.Chandra kala w/o B.Lakshmi Narasimha Reddy Hindu, Age 58 yrs, Dno:36, Gollapalli Village, Maruru Post, Rapthadu Mandal.

D33) K.Nagendramma W/o K.Narayana Reddy Hindu, Age 49yrs, Kanakadri Palli Village, Tadipatri Mandal.

పై దావాలో ప్రతివాదులైన మీరు హాజరు నిమిత్తం 10-2-2025వ తేదీన ఉదయం 10:30 గం..లకు వాయిదా వేసినారు. కావున మీరు ఆరోజు స్వతహాగా కానీ లేదా వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైనా ఆక్షేపణలు ఉన్న ఎడల తెలుపుకొనవలయును. లేని యెడల పై కేసు మీకు పరోక్షముగా తీర్మాణించెదరు.

వాయిదా తేది: 10-02-2025

కోర్టువారి ఉత్తర్వు మేరకు

ఇట్లు
డి.విశ్వేశ్వరరావు
న్యాయవాది, ధర్మవరం

క్యాన్సర్ బాధితుడికి మందులు పంపిణీ

విశాలాంధ్ర-లేపాక్షి: లేపాక్షిలోని ఎస్సీ కాలనీలో నివాసముంటున్న నరసింహమూర్తి క్యాన్సర్ వ్యాధితో గత ఏడాదిగా బాధపడుతున్నారు. ఈ విషయాన్ని వీరభద్రాలయ ధర్మకర్తల మండల చైర్మన్ కరణం రమానందన్ దృష్టికి టిడిపి కన్వీనర్ జయప్ప తీసుకువెళ్లారు. స్పందించిన దుర్గ వీరభద్ర దేవాలయం అభివృద్ధి కమిటీ చైర్మన్ కరణం రమానందన్ 42 వేల విలువైన వైద్య మందులను బాధ్యతనికి అందజేశారు. అయితే బాధితుడు గతంలో గుండె శస్త్ర చికిత్సలు చేయించుకున్నారు. అయితే దీనిపై మరికొంతమంది దాతలు ముందుకు వచ్చి ఏడాదికి సరిపడే మందుల్ని అందిస్తే అతను కోలుకునే అవకాశం ఉంది కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్, టిడిపి నాయకులు దుర్గా నాని పాల్గొన్నారు..

సచివాలయం దగ్గర రైతు కుటుంబం ఆత్మహత్యాయత్నం

విశాలాంధ్ర-పెనుకొండ: మండల పరిధిలోని మావటూరు గ్రామపంచాయతీలో గత నవంబర్‌లో సుధాకర్ రెడ్డి అనే రైతు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.అయితే ఆ రైతు డెత్ సర్టిఫికెట్ కోసం గ్రామ పంచాయతీ సెక్రటరీ శ్రీరాములని కలసి మూడు రోజుల తర్వాత సర్టిఫికెట్ కోసం అర్జీ పెట్టుకొని అప్పటినుంచి సర్టిఫికెట్ ఇవ్వకుండా ఉంటే విసిగిపోయి శుక్రవారం సుధాకర్ రెడ్డి తండ్రి రఘురామిరెడ్డి కుటుంబ సభ్యులతో కలసి పురుగుల మందు డబ్బాతో నిరసన తెలియజేశారు, పంచాయతీ కార్యదర్శి శ్రీరాములు అలసత్వం వహిస్తున్నాడని వారు ఆరోపణలు చేశారు. అనంతరం మండల అధికారులు జోక్యం చేసుకొని త్వరలోనే డెత్ సర్టిఫికెట్ ఇస్తామని కుటుంబ సభ్యులను చెప్పగా నిరసన విరమించారు.

ఉపాధి పనులు కల్పించి వలసలు ఆపండి

విశాలాంధ్ర-ఓబులదేవర చెరువు : మండల వ్యాప్తంగా 14 పంచాయతీలలో తక్షణమే ఉపాధి పనులు కల్పించాలని శుక్రవారం సిపిఐ ఆధ్వర్యంలో ఎంపీడీవోకు సీపీఐ పార్టీ పుట్టపర్తి నియోజకవర్గం కార్యదర్శి అంజనేయులు ఓడి చెరువు మండల కార్యదర్శి చలపతిలు వినతిపత్రం సమర్పించారు. కరువుతో ప్రజలు అల్లాడుతున్నారని వారికి పనులు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ధ్వజమెత్తారు. పంచాయతీలలో కూలీలకు పనులు కల్పించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పుట్టపర్తి నియోజకవర్గం కార్యదర్శి అంజనేయులు, ఓడీ చెరువు మండల కార్యదర్శి చలపతినాయుడు, సిపిఐ నాయకులు శ్రీనివాసులు, వెంకటరమణ, సుధాకర్, రత్నాబాయి పాల్గొన్నారు.

చెరువులకు తుంగభద్ర హెచ్ఎల్సీ నుండి అదనపు నీరు

విశాలాంధ్ర-ధర్మవరం: తుంగభద్ర హెచ్ఎల్సీ నుండి పీఏబీఆర్ ద్వారా అదనపు నీటిని తెప్పించి వారి కష్టాలు తీర్చనున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. నియోజకవర్గంలోని బత్తలపల్లి మండలంలోని రాఘవంపల్లి, తాడిమర్రి నార్సింపల్లి చెరువులకు తుంగభద్ర హెచ్ ఎల్ సి నుండి పీఏబీఆర్ కాలువ ద్వారా ఫిబ్రవరి 3 నుండి అదనంగా ఒక టీఎంసీ నీటిని విడుదల చేయనున్నట్లు మంత్రి సత్యకుమార్ యాదవ్ శుక్రవారం ట్విట్టర్‌లో పేర్కొన్నారు. బత్తలపల్లి, రాఘవంపల్లి, నార్సింపల్లి, ఏకపాదంపల్లి, పిన్నదరి గ్రామాల రైతులు తమకు కావలసినంత సాగునీరు అందకపోవడంతో వేరుశనగ పంట ఎండిపోతున్నట్లు మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సమస్యపై వెంటనే స్పందిస్తూ మంత్రి ఈఎన్సీ, సత్య సాయి, అనంతపురం జిల్లాల కలెక్టర్లు, సాగునీటిశాఖ ఎస్ఈలతో మాట్లాడి పిఏబిఆర్ కాల్వ ద్వారా చెరువు లకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫిబ్రవరి 3 నుండి ఈ చెరువులకు అదనంగా ఒక టీఎంసీ సాగునీరు విడుదల చేయనుండడంతో రైతులు సంతోషం వ్యక్తం చేశారు.

క్యాన్సర్ బాధితురాలికి చేయూత

విశాలాంధ్ర-ధర్మవరం: బుక్కరాయసముద్రం మండలం చెన్నంపల్లి గ్రామానికి చెందిన జి.వెంకట్ లక్ష్మి కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న విషయాన్ని మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలియజేయడంతో ఆయన వారికి హైదరాబాదులో ఉన్న బసవతారకం హాస్పిటల్‌లో చికిత్స పొందేలా ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ. 7 లక్షలు మంజూరు చేయించారు. మాజీ అనంతపురం జిల్లా అధ్యక్షులు సంధిరెడ్డి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు కొనకొండ్లా రాజేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి వారి ఇంటికెళ్లి మంజూరు పత్రాన్ని అందజేశారు.

నూతన ఆర్టీసీ బస్సులను ప్రారంభించి మంత్రి సవిత

విశాలాంధ్ర-పెనుకొండ: వైసిపి చేసిన అరాచకాలకు మరో 144 సంవత్సరాలైనా మోక్షం లభించదని మంత్రి సవితమ్మ వైసిపి పార్టీపై మండిపడ్డారు. పెనుకొండ ఆర్టీసీ బస్టాండ్‌లో మూడు నూతన బస్సులు ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జిల్లాలో లగ్జరీ,ఎక్స్ప్రెస్ అల్ట్రా పల్లె వెలుగు బస్సులను మొత్తం 85 బస్సులను ప్రారంభించామని తెలిపారు. పుట్టపర్తి నుంచి శ్రీశైలం మరియు ధర్మవరం నుంచి చెన్నై పుట్టపర్తి మీదుగా తిరుపతికి నూతన బస్సులో ప్రవేశపెట్టామని తెలిపారు. పెనుకొండ డిపో నుండి కర్నూలు బెంగళూరు నగరం నూతన ఎక్స్ప్రెస్ బస్సులు కూడా ఏర్పాటు చేశామన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో కొత్త రోడ్లు వేయకుండా, గుంతలు పూడ్చకుండా ప్రయాణికుల ఆరోగ్యంతో వైకాపా సర్కారు చెలగాటం ఆడిందని ఆరోపించారు. కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు ఆర్ఎం మధుసూదన్, డి ఎం రామసుబ్బయ్య, కూటమి నాయకులు శ్రీరామ్ యాదవ్ నారాయణస్వామి, నరహరి, త్రివేంద్ర, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వెంటనే కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలి

విశాలాంధ్ర-బత్తలపల్లి: మండలంలోని గ్రామాలలో రేషన్ కార్డులు లేని వారికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని సిపిఐ ఆధ్వర్యంలో శుక్రవారం బత్తలపల్లి మండల తహసీల్దార్ స్వర్ణలతకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుకు మధు, రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కాటమయ్య, సిపిఐ మండల కార్యదర్శి బండల వెంకటేశు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు కుల్లాయప్ప మాట్లాడుతూ స్టోర్ బియ్యంతో జీవనం గడుపుతున్న కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రని, సంక్షేమ పథకాల పేరుతో కొత్త రేషన్ కార్డులు ఆపడం సరైనది కాదన్నారు. అర్హత ఉన్న అనేకమంది సంక్షేమ పథకా లకు దూరమవుతున్నారని, రేషన్ కార్డుల ద్వారానే ఆదాయ ధ్రువీకరణ ద్వారా చదువుకున్న విద్యార్థులు ఫీజు రీయింబ ర్స్మెంట్ వర్తింప జరుగుతుంది. కొత్త ప్రభుత్వం వచ్చి ఏడాది కాలం కావస్తున్న కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయక పోవడం బాధాకరం అన్నారు. చర్యలు తీసుకుంటామని ఎమ్మార్వో హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుల రామకృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు సన్న పెద్దన్న, నాగభూషణ, వెంకటగారి పల్లి సత్యప్ప, నారాయణ, ఆదెప, వెంకటప్ప, వై.కేశవరెడ్డి, నారాయణస్వామి పాల్గొన్నారు.

వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కదిరి : పట్టణంలోని ఏం.జి.రోడ్‌లో వెలసిన శ్రీ కన్యక పరమేశ్వరి వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవంలో శుక్రవారం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీజేపీ మాజీ ఎమ్మెల్యే పార్థసారథితో కలిసి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పిం చారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడం సంతోషకరమైన విషయమని తెలిపారు. ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడం పై ఆర్యవైశ్య సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. కార్యక్రమంలో ఆర్డీవో వి.వి.ఎస్.శర్మ, బీజేపీ యువ నాయకులు వంశీ కృష్ణ, ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

అప్పుల నుంచి అభివృద్ధి వైపు

విశాలాంధ్ర-రామగిరి: జగన్ పరిపాలన చేతకాక రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచేసిపోతే సీఎం చంద్రబాబు వాటిన్నింటినీ తీరుస్తూ అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నారని ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. నియోజకవర్గంలో శుక్రవారం పలుచోట్ల రోడ్ల నిర్మాణాలకు భూమి పూజలు, నిర్మాణం పూర్తైన రోడ్లను వారు ప్రారంభించారు. రామగిరి మండలం ఎగువపల్లి నుంచి కొత్తగాదిగకుంట వరకు వయా పి.ఆర్.కొట్టాల గ్రామం మీదుగా రూ.3కోట్ల నాబార్డ్ నిధులతో నిర్మించే 5కిలోమీటర్ల తారు రోడ్డుకు వారు భూమిపూజ చేసి, స్వయంగా హిటాచి నడిపి శ్రీరామ్ పనులు ప్రారంభించారు. అనంతరం పి.ఆర్.కొట్టాలలో రూ.29.50లక్షలు ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్ నిధులతో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించారు. ఈ పనులకు ఇంకనూ అవసరమైన రూ.40లక్షల నిధులను సమకూర్చుతామని హామీ ఇచ్చారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ మాట్లాడుతూ గత ఐదేళ్లలో ఒక్క అభివృద్ధి పని చేయకుండా రాష్ట్రాన్ని సర్వ నాశనం చేశారని వైసీపీ ప్రభుత్వం పై మండిపడ్డారు. రూ.10లక్షల కోట్లు అప్పులు చేసి జగన్ దిగిపోతే ప్రతి ఏటా దీనికి రూ.71వేల కోట్లు అసలు, వడ్డీ ఈ ప్రభుత్వం చెల్లించాల్సి వస్తోందన్నారు. పైగా వివిధ శాఖల్లో చెల్లించాల్సిన బకాయిలే రూ.1లక్షా 40వేల కోట్లు ఉన్నాయని, గతంలో ఏ ప్రభుత్వం ఈ స్థాయిలో బకాయిలు పెట్టలేదన్నారు. తెచ్చిన అప్పులు ప్రభుత్వ ఆదాయం పెంచే సాగునీటి ప్రాజెక్టులు, అమరావతి నిర్మాణం లాంటి వాటిపై కాకుండా విలాసాలు, జగన్ విలాసాలు, జల్సాలకు దుబారా చేసిన ప్రభుత్వ సొమ్ము రూ.20వేల కోట్లు వరకు ఉందన్నారు. మంజూరైన రోడ్లను కూడా తమ కమీషన్ల కోసం చేయనివ్వకుండా తోపుదుర్తి సోదరులు అడ్డుకున్నారన్నారు. ఎన్ని ఇబ్బందికర పరిస్థితులున్నా, రోడ్ల సమస్య లేకుండా చేస్తామని స్పష్టం చేశారు.

నిబంధనల మేరకు ప్రైవేట్ ఆసుపత్రులను నిర్వహించాలి..

ఆర్డీవో మహేష్

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం ప్రైవేట్ హాస్పిటల్స్ విధిగా నిర్వహించాలని ఆర్డిఓ మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని స్పందన ఆసుపత్రి, దేవి నర్సింగ్ హోమ్, విజయలక్ష్మి హాస్పిటల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. వీరి వెంట డిప్యూటీ డిఎంహెచ్ఓ సెల్వియా సాల్మన్ కూడా ఉండి నియమ నిబంధనలు ప్రకారం ఉన్న వాటిని వివరించారు. అనంతరం ఆసుపత్రిలోని స్కానింగ్ కేంద్రాలను పరిశీలించారు. అనంతరం నియమ నిబంధనల ప్రకారం రికార్డులు సరిగా ఉన్నాయా? లేదా? అన్నవాటిని వారి క్షుణ్ణంగా పరిశీలించారు. తదుపరి లింగ నిర్ధారణ చేయరాదన్న నోటీస్ బోర్డును ఆసుపత్రి వెలుపల కూడా తప్పకుండా పెట్టాలని సూచించడం జరిగింది. ప్రైవేట్ ఆసుపత్రులకు వచ్చే రోగులను నాణ్యతతో కూడిన వైద్య సేవలను అందించాలని తెలిపారు. రోగులతో కాసేపు మాట్లాడి వారికి అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ఎన్టీఆర్ వైద్య సేవల వివరాలను, రికార్డును కూడా పరిశీలించడం జరిగింది. స్కానింగ్ విషయంలో సరైన క్రమంలో నిర్వహిస్తున్నారా లేదా అన్న వాటిని కూడా పరిశీలించడం జరిగింది. లింగ నిర్ధారణ విషయంలో తప్పకుండా విధిగా ఆ విషయాన్ని పాటించాలని, ఎవరు కూడా స్కానింగ్ చేసిన తర్వాత ఎటువంటి వివరాలు తెలపకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో సెల్వియా సల్మాన్‌తో పాటు అయా ఆసుపత్రి యాజమాన్యం పాల్గొన్నారు.

అవకతవకలపై కౌన్సిలర్ల ఆగ్రహం

టిపిఓ సాయి ప్రసాదును సరెండర్ చేస్తూ తీర్మానం

విశాలాంధ్ర-ధర్మవరం : మున్సిపాలిటీలో టిపిఓగా విధులు కొనసాగిస్తున్న సాయి ప్రసాదుపై అవినీతి ఆరోపణలు రుజువు కావడంతో కౌన్సిల్ సమావేశంలో వారిని ప్రభుత్వానికి సరెండర్ చేస్తూ తీర్మానం చేశామని చైర్మన్ కాచర్ల లక్ష్మీ తెలిపారు. శుక్రవారం పురపాలక సంఘం కార్యాలయంలో కౌన్సిల్ సమావేశం చైర్మన్ అధ్యక్షతన జరిగింది. మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ సమస్యలపై కౌన్సిలర్లతో చర్చించారు. టిపిఓ సాయిప్రసాద్ భావన నిర్మాణాల అనుమతుల విషయంలో ప్రజల నుండి లంచాలను తీసుకుంటున్నట్లు ఆధారాలతో సహా రుజువు చేశారు. తదుపరి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పట్టణానికి గతంలో ఎంతో అభివృద్ధి చేశారని, వారి ఫ్లెక్సీలను ఏర్పాటు చేస్తుంటే మున్సిపల్ అధికారులు అనుమతి ఇవ్వకపోవడంపై వైసీపీ కౌన్సిలర్లు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. మరికొందరు కౌన్సిలర్లు మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో మాస్టర్ ప్లాన్ల రోడ్ల వివరాలు ప్రజలకు తెలియక పోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. డివైడర్ల మధ్యలో మొక్కల సంరక్షణను మరిచిపోయారన్నారు. పట్టణంలో వీధిలైట్ల కొరత, పారిశుధ్యం అధ్వానంగా ఉం దన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ వేముల జయ రామిరెడ్డి శంషాద్ బేగం, కో ఆప్షన్ సభ్యులు భూసేట్టి రామకృష్ణ మెప్మా టిపిఓ విజయభాస్కర్‌రాయల్, మున్సిపల్ మేనేజర్ పాల్గొన్నారు.

ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడిగా నరసింహులు

విశాలాంధ్ర-కదిరి: ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడిగా మీసాల నరసింహులు ఎన్నికయ్యారు. తనను ఎన్నిక చేసిన సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం.వేమయ్య యాదవ్,ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లెనిన్ బాబు, రాష్ట్ర ఉపాధ్యక్షులు సంతోష్‌కు ధన్యవాదాలు తెలిపారు. నేటి నుండి జిల్లాలోని నిరుద్యోగ విద్యార్థి విద్యార్థుల సమస్యల పట్ల నిరంతరంగా పోరాటాలు చేస్తూ వారిని చైతన్య పరచడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

ఫిబ్రవరి 5న వైసీపీ 'ఫీజు పోరు'

విశాలాంధ్ర-ధర్మవరం: విద్యార్థుల జీవితాలతో కూటమి ప్రభుత్వం చెలగాటం ఆడుతుందని మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదల కోసం ఫిబ్రవరి 5న తలపెట్టిన 'ఫీజు పోరు' కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను తన కార్యాలయంలో ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇప్పటి వరకు రూ.3900 కోట్ల ఫీజులు, స్కాలర్‌షిప్స్ బకాయి ఫీజులు చెల్లించకపోవడంతో లక్షలాది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. ఫిబ్రవరి 5న రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టర్లకు డిమాండ్ పత్రాలు విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి ఆందోళన కార్యక్రమాన్ని వైసీపీ చేపడుతుందని అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.

మన ధర్మవరం - మన స్వచ్ఛ సంకల్పం

విశాలాంధ్ర-ధర్మవరం: మన ధర్మవరం - మన స్వచ్ఛ సంకల్పం లోకార్యక్రమంలో భాగంగా నిన్న ఎన్డీఏ కార్యాలయం పక్కన జరిగిన బీజేపీ చేరికల సభ అనంతరం భోజన కార్యక్రమం సందర్భంగా అక్కడ పడి వున్న చెత్తను శుభ్రం చేశారు. మంత్రి సత్య కుమార్ సూచన మేరకు, నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు, బీజేపీ నాయకులు కలిసి సభ ప్రాంగణం , భోజన మైదానాన్ని శుభ్రం చేసి పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన పెంచేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు జింక చంద్ర శేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు సాకే ఓబులేసు ,దోలా రాజా రెడ్డి, బిల్లే శ్రీనివాస్ ,అంగజాల రాజశేఖర్, నభీ రసూల్ , జూటూరు వెంకటేష్, నాగభూషణ్, కరుగు మల్లికార్జున, చింతా మంజునాథ, భాస్కర్ రెడ్డి, కుమారు, మహేష్, బండ్లపల్లి రాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా వాసవీ కన్యకా పరమేశ్వరి దేవి ఆత్మార్పణ దినోత్సవం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని కేపిటి వీధిలో గల వాసవి దేవాలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఈనెల 30, 31 రెండు రోజులపాటు వాసవి కన్యకా పరమేశ్వరి దేవి విశ్వరూప సందర్శన (ఆత్మార్పణ) దినోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించుకున్నారు. తొలి రోజు గణపతి పూజ, స్వస్తివాసనం, కలశ స్థాపన, కన్యకల విశేష పూజలు జరిగాయి. తదుపరి రెండవ రోజు అమ్మవారికి అభిషేకం (మూలవిరాట్ విగ్రహం), ప్రధాన కన్యక తో పాటు ఇతర కన్యకల మంగళ స్నానాలు గావించి 102 కలశలముతో ఆర్యవైశ్య మహిళలతో నేల తాళాలతో పాండురంగ స్వామి దేవాలయం నుండి కన్యకాపరమేశ్వరి దేవాలయనికి చేరుకొని సర్వదేవత హోమాలు నిర్వహించారు. తదుపరి ఉత్సవమూర్తికి ప్రధాన కన్యకతో పాటు ఇతర కన్యకలతో క్షీరాభిషేకము, ఆర్యవైశ్యు లచే అభిషేకం, అమ్మవారికి ఒడిబియ్యం, గర్భగుడిలో అమ్మవారికి పూజలు నిర్వహించారు. తదుపరి పూర్ణాహుతి వివిధ కార్యక్రమాలు అర్చకుల నడుమ వేదమంత్రాలు జరిగాయి. సాయంత్రం గుండ ప్రవేశం కార్యక్రమంలో అనేకమంది ఆర్యవైశ్యులు కంకణం కట్టుకొని తడి బట్టలతో గుండ ప్రవేశం చేశారు. అనంతరం వాసవి కళ్యాణ మండపంలో అద్భుత అలంకారములతో వాసవి మాత అగ్నిప్రవేశ దృశ్యమాలిక విగ్రహాలను కూడా ఏర్పాటుచేసిన వైనం అందరినీ ఆకట్టుకుంది. అదేవిధంగా 16 అడుగుల ఎత్తులో గంధం అలంకారంతో అమ్మవారి విశ్వరూప దర్శనం కూడా ఆర్యవైశ్యుల్ని భక్తి భావనలో ముంచేసింది. ఈ విశ్వరూప దర్శనం గంధం అలంకరణ క్రిష్ణగిరి వాస్తవ్యులు శ్రీధర్ శర్మ నిర్వహించారు. అంతేకాకుండా గత రెండు రోజులుగా అర్చకులు నారాయణమూర్తి, చంద్రశేఖర్ శర్మ వివిధ హోమాలతో పాటు అమ్మవారి అలంకరణ ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జూటూరు రమణయ్య ప్రెసిడెంట్ సుదర్శన్ గుప్తా కార్యదర్శి పిన్ను అశోక్ కుమార్ కోశాధికారి తబ్జుల శ్రీనివాసులు ఆలయ చైర్మన్ పిన్ను శ్రీనివాసులు, పిఆర్ ఓ శ్రీనివాసులు, వాసవి మహిళా మండలి అధ్యక్షురాలు పోలమడ రూప రాగిణి, కార్యదర్శి మంజు సంయుక్త, కోశాధికారి కాకుమాని కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, శనివారం 01, ఫిబ్రవరి 2025

బరువు తక్కువ ఉండడంపై డీలర్ల ఆవేదన

విశాలాంధ్ర-బత్తలపల్లి: బత్తలపల్లి మండల స్టోర్ డీలర్లు, ఎమ్మార్వో, సిఎస్‌డిటితో తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం మారి ఏడు నెలల అవుతున్న ఇంకా బఫర్ అందజేయలేదని రేషన్ బియ్యం వచ్చినప్పుడు కూలీల డబ్బులు అధిక మొత్తం కావాలనే వేధిస్తున్నారని వాపోయారు.ఒక బస్తాకు 50 కేజీలు ఉండాల్సిన బియ్యం కేవలం 44 నుంచి 46 కేజీలు మాత్రమే వస్తున్నాయని వారు తెలియజేశారు. వీటి కారణంగా తక్కువ బరువు ఉండటం చేత అధిక నష్టం జరుగుతుందని స్టోర్ డీలర్లు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపైన తగిన చర్య తీసుకోవాలని మండల స్టోర్ డీలర్ల ఎమ్మార్వో తెలియజేశారు. ఈ సమస్యపై త్వరగానే సంబంధిత అధికారులతో చర్చ జరిపి న్యాయం చేస్తామని సిఎస్‌డిటి (రామకృష్ణ) ఎమ్మార్వో తెలిపారు.

తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా విద్యను అభ్యసించాలి

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రతి విద్యార్థిని తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా విద్యను అభ్యసించాలని భారతీయ జనతా పార్టీ నాయకులు డోలా రాజారెడ్డి, దాత కలవల మహేష్ విద్యార్థినిలకు పిలుపునిచ్చారు. స్థానిక బిఎస్సార్ బాలికల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు అదనపు తరగతులు నిర్వహణ సందర్భంగా దాతల సహాయ సహకారాలతో పాఠశాల ఉపాధ్యాయులుఅల్పాహారాన్ని అందిస్తున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై తదుపరి డోలా రాజారెడ్డి మాట్లాడుతూ మెరుగైన ఫలితాలను సాధించేందుకు ఉపాధ్యాయుల విద్యార్థులకు స్టడీ అవర్స్ ఏర్పాటు చేయడం అభినందనీయమని, ఇందుకోసం దాతల సహాయ సహకారాలతో అల్పాహారాన్ని ఏర్పాటు చేయడం ప్రశంసనీయమన్నారు.ఈ సందర్భంగా దాత, బిజెపి నాయకులైన కలవల మహేష్ ను బిజెపి నాయకులు డోలా రాజారెడ్డి పాఠశాల అధ్యాపకులు ఘనంగా సన్మానించారు. అనంతరం డోలా రాజారెడ్డి మాట్లాడుతూ ప్రతిరోజు 200 మంది విద్యార్థులకు అల్పాహారం అందించడం ప్రశంసనీయమన్నారు. ప్రతి విద్యార్థిని త్వరలో జరగబోవు 10వ తరగతి పరీక్ష ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి తల్లిదండ్రుల ఆశయాలను నిలబెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమాపతి, దాత కలవల మహేష్, ఉపాధ్యాయుల రామకృష్ణ నాయక్ పాల్గొన్నారు.

పిఎస్యు రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరంలో పట్టణంలో ఫిబ్రవరి 25,26 వ తేదీలలో జరుగు ప్రగతిశీల విద్యార్థి సంఘం రాష్ట్ర మూడో మహాసభలు జయప్రదం చేయాలని ధర్మవరం పట్టణంలోని ఎన్జీవో కార్యాలయం నందు విలేకరుల సమావేశంలో కరపత్రాలువిడుదల చేయడం జరిగిందని పి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు నరేంద్ర కార్యదర్శి సుబ్బరాయుడు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా డిగ్రీ,పిజీ ఇంజనీరింగ్ తదితర వృత్తి విద్యా కోర్సులు చదువుతున్న విద్యార్థులకు సంబంధించి పెండింగ్లో వున్న 3,580 కోట్ల ఫీజు రియంబర్స్ మెంట్ను విడుదల చేయాలనీ జీవో నెంబర్ 77ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ విద్యాసంస్థలలో అధిక ఫీజుల దోపిడీలను అరికట్టాలని ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలుచేయాలని తెలిపారు.అలాగే సూపర్ సిక్స్ లో భాగమైన తల్లికివందనం వెంటనే విడుదల చేయాలనీ తెలిపారు.ఈ హాసభలలో రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు చర్చించి, భవిష్యత్ ఉద్యమాలకు సిద్దమవుతున్నట్లు తెలిపారు.ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా పిఎస్ యు జాతీయ కార్యదర్శి మహమ్మద్ షఫి ఉల్లా హాజరు అవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి ఎస్ యు పట్టణ అధ్యక్షులు నందకిషోర్,గునవరణ్, సాయి, భాస్కర్, కిరణ్,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

రౌండ్ టేబుల్ వితరణ

విశాలాంధ్ర-నంబులపూలకుంట : రెడ్డి వారి పల్లి గ్రామంలోని నాన్ భవిత కేంద్రానికి బీజేపీ మైనార్టీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్, మండల అధ్యక్షుడు షేక్ బాబ్జాన్ పన్నెండు వేల రూపాయల విలువ గల రౌండ్ టేబుల్‌ను వితరణ చేశారు. పుట్టిన ఊరికి ఎంతైనా సేవ చేయడానికి వెనుకాడనని తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యుడు రామ మోహన్, మైనార్టీ మోర్చా మండల అధ్యక్షుడు చాంద్ బాషా పాల్గొన్నారు.

వాసవి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారికంగా చేపట్టడం హర్షనీయం

విశాలాంధ్ర - తాడిమర్రి : న్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవాన్ని కూటమి ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడం అభినందనీయమని ఆర్యవైశ్య మండల అధ్యక్షుడు నిచ్చెన మెట్ల గంగాధర్ టిఎన్ టియు సి జిల్లా ఉపాధ్యక్షులు ముంటిమడుగు హర్ష ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వీర బొమ్మ వేణుగోపాల్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు. వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం అమ్మవారిని ప్రత్యేక అలంకరణలో గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. పెద్ద ఎత్తున ఆర్యవైశ్య సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

ఫీజు పోరును విజయవంతం చేయండి

విశాలాంధ్ర-ఉరవకొండ: అనంతపురం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఫిబ్రవరి 5వ తేదీన నిర్వహించనున్న వైఎస్ఆర్సిపి ఫీజు పోరు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో కలిసి ఫీజు పోరు కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం చంద్రబాబు విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్, తల్లికి వందనం, ఇతర సంక్షేమ పథకాలను నిలిపివేశారన్నారు. వాటిని ఇవ్వలేనని బహిరంగంగా సీఎం చెప్పడం సిగ్గుచేటని అన్నారు. ఫీజులివ్వకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నందుకు నిరసనగా అన్ని వర్గాల ప్రజలతో పాటు విద్యార్థి విభాగాలతో కలిసి కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా వైఎస్సార్ సీపీ శ్రేణులు, విద్యార్థులు భారీగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా పదవీ విరమణ సన్మాన సభ

విశాలాంధ్ర-శింగనమల: శింగనమల మండల ఎంపీడీవోగా గత మూడు సంవత్సరంల నుండి విధులు నిర్వహిస్తున్న ఎంపీడీవో నిర్మల కుమారి శుక్రవారం పదవీ విరమణ పొందారు. ఈ కార్యక్రమం ఎంపీపీ యోగేశ్వరి అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథులుగా తాసిల్దార్ బ్రహ్మయ్య, నూతన ఎంపీడీవో భాస్కర్, లు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ మూడున్నర సంవత్సరాల కాలంలో ప్రజల మన్ననలు పొంది ప్రజలకు సేవలు అందించారని కొనియాడారు. ఉద్యోగమన్నది కత్తి మీద సాము లాంటిదని ఒత్తిళ్ళని ఎదుర్కొని అర్హులైన వారందరికీ తేడా ల్లేకుండా ప్రజలకుసేవ చేశారన్నారు. పదవీ విరమణ కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో హాజరై ఎంపీడీవో నిర్మల కుమారిని ఘనంగా ఘనంగా సన్మానించారు.

ఉపాధ్యాయుడికి ఘనంగా సన్మానం

విశాలాంధ్ర-గుడిబండ : మండలంలోని ఎస్ రాయపురం గ్రామంలో మండల ప్రజా పరిషత్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న కరియప్ప శుక్రవారం పదవి విరమణ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు అందరూ కలిసి గుడిబండ మండల పరిషత్ పాఠశాలలో వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చేందుకు తల్లిదండ్రుల కంటే ఎక్కువ క్రమశిక్షణతో విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు ఆయన కృషి చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ నరసయ్య, ఎంఈఓ లు గంగాధర్, రవిచంద్ర కుమార్, ఉపాధ్యాయులు బంగారులింగ, నంజుం దప్ప, తదితరులు పాల్గొని పదవి విరమణ చేసిన కరియప్ప దంపతులను దంపతులను ఘనంగా సన్మానించారు.

ఏరువుల వాడకంపై రైతులకు అవగాహన

విశాలాంధ్ర - అగళి : మండలం మధుడి రైతుసేవా కేంద్ర పరిధిలో మండల వ్యవసాయ అధికారి శేఖర్ నాయక్ వ్యవసాయ సైంటిస్ట్ రామసుబ్బయ్య మధుడిలో రంగనాథప్ప పొలంను సందర్శించి, రైతులకు రబీ సీజన్‌కి సంబంధించి చీడ పీడలా నివారణ ఏరువుల యాజమాన్యం గురించి తగు సూచనలు చేశారు. ఉదయం వేళలో చలి ప్రభావం ఎక్కువ కారణంగా మచ్చ తెగులు ఎక్కువగా ఉన్న కార్బండిజమ్ -1గ్రా, హేక్సకనోజోలు 2ఎంఎల్ లీటర్ నీటికిను స్ప్రే చేయాలని సూచించారు. వేరుశేనగలో ఊడలు దిగే సమయం లో కాంప్లెక్స్ ఏరువులు వేయరాదు అని యూరియా/ జీప్ సమ్‌ను వేసుకోవలసినదిగా, ఫార్ములా 4ను 30-35 రోజుల వ్యవదిలో వేసుకోవడం వల్ల మంచి దిగుబడి వస్తుంది అని తెలియచేసారు. అలాగే వరి పంట లో మంచి దిగుబడి కొరకు 200కేజీ లు ఎస్ ఎస్ పి 50కేజీ యూరియా, 25కేజీ పోటాష్ ను వేసుకోవాలని రైతులకు సూచించారు మండల వ్యవసాయ అధికారి హెచ్ శేఖర్ నాయక్ రబీ పంట నమోదు చేసుకోవాలని రైతులకి సూచించారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రాగి విత్తనాలను అగళి మండలం లోని వ్యవసాయ పరపతి సంఘం వారు రైతుల వద్దకే వచ్చి క్వింటాళ్లుకు 4290 రూపాయలతో కొనుగోలు చేసుకుంటున్నారు కావున రైతులు గమనించి రాగి విత్తనం కొనుకోలు చేయవలసినదిగా మండల వ్యవసాయ అధికారి తెలియచేసారు, ఈ పొలానికి రైతులు, మధుడి అగ్రికల్చర్ అసిస్టెంట్ శివప్రియ, ప్రశాంత్ కుమార్, జడ్ బి ఎన్ ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

సత్ప్రవర్తనపై కౌన్సిలింగ్

విశాలాంధ్ర-కదిరి టౌన్: కదిరి పట్టణము నందు రాత్రి పూట జులాయిగా తిరుగుతూ గొడవలు సృష్టించే వారి పట్ల కఠిన వైఖరి అవలంభిస్తామని కదిరి అర్బన్ సీఐ నారాయణ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆకతాయిలు తిరుగుతూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే నలుగురికి కౌన్సిలింగ్ ఇచ్చి తహసీల్దార్ వద్ద బైండొవర్ చేశారు. రాత్రి పూట జులాయిగా తిరుగుతూ గొడవలు సృష్టించే వారిని పట్టుకొని వారికి తల్లితండ్రుల సమక్షములో గట్టి కౌన్సిలింగ్ ఇవ్వడముతో పాటు వారిని సత్ప్రవర్తన కొరకు వారిని తహసీల్దార్ గారి వద్ద బైండొవర్ చేయించడము జరిగిందన్నారు. పట్టణములో రాత్రి 10 గంటలు దాటినా తర్వాత ఎటువంటి షాపుల నిర్వహణకు అనుమతి లేదు. ఇప్పటికే నిబంధనలు ఉల్లంఘించిన అటువంటి కొంతమంది షాపు యజమానులను గుర్తించి వారి పై కేసులు నమోదు చేయడమైనదన్నారు. అంతే కాకుండా రాత్రి పూట తాగి రోడ్ల మీద అనవసరముగా తిరిగే వారిపట్ల, మోటార్ సైకిల్స్, స్కూటీల మీద వీలింగ్ చేసే వారి పట్ల, అలాగే రాత్రి సమయాలలో స్కూల్స్, కాలేజీ గ్రౌండ్స్ నందు కూర్చుని మద్యము సేవించే వారి పట్ల ప్రత్యేక దృష్టి పెట్టి వారిని పట్టుకునేందుకు మొబైల్ టీములు పెట్టడము జరిగిందన్నారు. వారిని పట్టుకొని వారి మీద కేసులు నమోదు చేయడము జరుగుతుందని సీఐ హెచ్చరించారు.

వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం

విశాలాంధ్ర-తనకల్లు: కూటమి ప్రభుత్వం అధికారికంగా ప్రకటించిన వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవంలో మండల కేంద్రంలోని కన్యకా పరమేశ్వరి ఆలయంలో కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ పాల్గొన్నారు. ఆలయానికి వచ్చిన ఆయనకు పూర్ణకుంభంతో అర్చకులతో పాటు ఆర్య వైశ్య కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. వాసవి మాతకు పట్టు వస్త్రాలు సమర్పించిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో కందికుంట మాట్లాడుతూ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి తన భౌతిక దేహాన్ని విడిచి భగవంతునిలో ఐక్యమైన రోజునే వాసవి ఆత్మార్పణ దినోత్సవంగా జరుపుకుంటామని ఈ జనవరి 31 ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడం సంతోషించదగ్గ విషయం అన్నారు ఆర్యవైశ్యులు సమాజానికి మార్గదర్శకంగా ఉంటూ వారి సంపదలు సమాజ శ్రేయస్సుకు ఉపయోగపడే విధంగా వారి నడవడికలు ఉంటాయని ఆర్యవైశ్యులకు కూటమి ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందన్నారు అందరి ఆలోచనలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించి అమలు పరుస్తుంది అన్నారు. ఆత్మార్పణ దినోత్సవ సందర్భంగా ఆర్యవైశ్య కమిటీ విందు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శోభా సువర్ణమ్మ ఎస్సై గోపి ఆర్ ఐ మల్లికార్జున రావు టిడిపి మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి హాస్పిటల్ కమిటీ మెంబర్ సోంపాలెం నాగభూషణ మహిళా మండలి అధ్యక్షురాలు తోట సరోజమ్మ ఆర్యవైశ్య కమిటీ సభ్యులు పబ్బతి నాగేంద్రప్రసాద్ పబ్బతి రామాంజనేయులు పబ్బతి ఆనంద్ గోపాల్ తో పాటు ఆర్యవైశ్య మహిళలు తదితరులు పాల్గొన్నారు.

పింఛన్‌ల పంపిణీలో అందరూ పాల్గొనాలి

విశాలాంధ్ర-పుట్టపర్తి : అర్హులైన పేదలందరికీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు సంక్షేమ పథకాలు దశలవారీగా అందిస్తామని పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మాజీమంత్రి పల్లె రఘునాథరెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పింఛన్ల పంపిణీలో భాగంగా శనివారం పుట్టపర్తి నియోజక వర్గంలోని అన్ని పంచాయతీల్లో ప్రభుత్వ ఆధ్వర్యంలో జరిగే పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి ఉదయం 6 గంటలకే స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులు, తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు. పుట్టపర్తి నియోజకవర్గం లో జరిగే పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి ఆయా మండలాల్లోని స్థానిక ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు సచివాలయ ఉద్యోగులు, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు ఆయా పంచాయతీల్లో తప్పనిసరిగా హాజరుకావాలని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పిలుపునిచ్చారు.

క్యాలెండర్ ఆవిష్కరించిన డీఈవో

విశాలాంధ్ర-కొత్తచెరువు: శ్రీ సత్యసాయి జిల్లా ఎంఈఓల 2025 సంవత్సరం క్యాలెండర్ జిల్లా విద్యాశాఖ అధికారి కృష్ణప్ప, ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంఈఓలు ఈ క్యాలెండర్లను తీసుకు రావడం పట్ల వారికి అభినందనలు తెలిపారు అంకిత భావంతో విధులను నిర్వహించి విద్య అభివృద్ధికి కృషి చేయాలని వారికి సూచించారు. జిల్లా అధ్యక్షులు ఎంఈఓలటు అధ్యక్షులు ప్రసాదు, ఎంఈఓలు గోపాల్ నాయక్ ,జయచంద్ర, సంపూర్ణ, ఏడిలు రామకృష్ణ, నాగరాజు, ప్రిన్సిపల్ రామకృష్ణ, పురుషోత్తం, ప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రథసప్తమిలో పాల్గొనాలని మంత్రికి ఆహ్వానం

విశాలాంధ్ర-ఉరవకొండ: ఫిబ్రవరి 4వ తేదీన ఉరవకొండ మండలం బుధగవి గ్రామంలో సూర్యనారాయణ స్వామి దేవాలయంలో జరిగే రథసప్తమి కార్యక్రమంలో పాల్గొనాలని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ను ఆలయ కమిటీ చైర్మన్ చిరంజీవి మరియు సభ్యులు ఆహ్వానించారు. శుక్రవారం మంత్రి ఉరవకొండ కి వచ్చిన సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి రథసప్తమి పూజా కార్యక్రమంలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

బాధ్యతలు స్వీకరించిన తహశీల్దార్

విశాలాంధ్ర-అమరాపురం: అమరాపురం నూతన తహసిల్దార్‌గా లక్ష్మీనరసింహ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ విన్సెంట్ పాల్, వీఆర్వోలు, సర్వేయర్లు మరియు సిబ్బంది నూతన తహసిల్దార్‌ను శాలువావేసి పూలమాలతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి రెవిన్యూ పరమైన సమస్యలను తీర్చడానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.

యువకుడు ఆత్మహత్య

విశాలాంధ్ర-పెనుకొండ: నగర పంచాయతీ పరిధిలోని బోయపేట నందు శుక్రవారం వంశీ 19 సంవత్సరాలు ఇంట్లో ఉరి వేసుకొని మృతి చెందారు తండ్రి నాగరాజు, తల్లి అంజనమ్మ , వీరు ఇటుకల పనికి వెళ్లి జీవిస్తూ ఉంటారు, మృతుడు వంశి, కియ అనుబంధ సంస్థ అనంత టెక్కులో పనిచేస్తూ సాఫీగా జీవనం సాగించేవారు. ఏం జరిగిందో ఏమో కానీ ఒకగాని ఒక్క కొడుకు చనిపోవడంతో వారి తల్లిదండ్రులు బంధువులు రోదనలు మింటాయి. ఈ సంఘటనపై వినుకొండ ఎస్సై వెంకటేశ్వర్లు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని అలాగే మృతదేహాన్ని పెనుకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి శవ పరీక్ష నిర్వహించి మృతదేహాన్ని తల్లిదండ్రులకు అప్పచెప్పమని ఈ సంఘటనపై దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు

విశాలాంధ్ర-బుక్కపట్నం: కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆర్యవైశ్యుల కులదైవమైన శ్రీ వాసవి కన్యకా అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారికంగా ప్రకటించడం శుభ పరిణామణి ఆర్య వైశ్య సంఘం నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం రోజున వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా నియోజకవర్గంలోని కొత్తచెరువు బుక్కపట్నం పుట్టపర్తి మండల కేంద్రాలలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయాలకు పట్టు వస్త్రాలను మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పుట్టపర్తి శాసనసభ్యురాలు పల్లె సింధూర రెడ్డి ఆదేశాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి ప్రశాంత్ కుమార్ పట్టు వస్త్రాలను ఆలయాల కమిటీల వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం నాయకులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వెంకటనారాయణ, పెనుజూరి మహేష్ గంగాధర్, పార్థసారథి సంఘం నాయకులు లక్ష్మణమూర్తి, తల్లం మల్లికార్జున, సుధాకర్, పెద్ద సంఖ్యలో ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

త్వరలో శ్రీవారి కళ్యాణోత్సవాలు

విశాలాంధ్ర - అగళి : త్వరలోనే ఐదు మండలాల్లో తిరుమల తిరుపతి పాలక మండలి సభ్యులు ఎం ఎస్ రాజు నేతృత్వంలో శ్రీవారి కళ్యాణోత్సవాలు నిర్వహిస్తునట్లు తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి పేర్కొన్నారు.స్థానిక కన్యాకాపరమేశ్వరి దేవాలయంలో శుక్రవారం అమ్మవారి అత్మార్పణ దినోత్సవాన్ని ఆర్యవైశ్యులు ఘనంగా జరుపుకొన్నారు. ఈ వేడుకలకు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి హాజరు కాగ ఆర్యవైశ్యులు పూర్ణకుంభంతో అయన ను స్వాగతించారు. ఈసందర్భంగా జ్యోతి ప్రజ్వలనా చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ ఉమేష్ మండల కన్వీనర్లు కుమార్ స్వామి,దాసిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి జి కె ఈరన్న మాజీ సింగల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్ క్లస్టర్ ఇంచార్జ్లు ,నాయకులు పాల్గొన్నారు.

రాయితీ రుణాలకు దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర-కదిరి: వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆదేశాలమేరకు మున్సిపల్ పరిధిలోని స్వయం ఉపాధి, జనరిక్ మెడికల్ షాప్ ల కోసం దరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ చంద్రమ్మ తెలిపారు. బీసీ,ఈ బీసీ,కమ్మ,రెడ్డి, క్షత్రియ,వైశ్య, బ్రాహ్మణ కులాల నిరుద్యోగ యువతీ యువకులు ఫిబ్రవరి 7వ తేదీ లోపు సమీపంలోని సచివాలయాలలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. కదిరి పురపాలక సంఘం మంజూరైన వివరాలు స్వయం ఉపాధి కొరకు బీసీ-71,కాపు -8,ఈ బీసీ-2,కమ్మ -2,రెడ్డి-1, ఆర్యవైశ్య-1, బ్రాహ్మణ-1, మొత్తం 86, జనరిక్ మందుల షాపు కోసం బీసీ -1, ఈ బీసీ-1, కమ్మ-1, ఆర్యవైశ్య-1 మొత్తం 4 మంజూరు అయ్యాయని ఆమె తెలిపారు.

సివిల్ రైట్స్ హక్కులపై అవగాహన

విశాలాంధ్ర - అగళి : మండల పరిధిలోని హుల్లెకెర గ్రామంలో శుక్రవారం సివిల్ రైట్స్ హక్కులపై ఎస్ ఐ వీరేష్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్సై వీరేష్ ఆర్ఐ చంద్రశేఖర్ మాట్లాడుతూ గ్రామాల్లో అందరూ సమానత్వమేనని ఒక్కరూ ఎక్కువ ఒక్కరూ తక్కువ అభిప్రాయాలూ లేవన్నారు. ముఖ్యంగా అంటరానితనం రెండు గ్లాసుల పద్ధతి వీటన్నిటిని విడనాడాలని చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఎవరు కూడా ఏ కులాన్ని తక్కువ చేసి మాట్లాడరాదన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో లావణ్య గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ నాయకుడి మృతికి సంతాపం

విశాలాంధ్ర-గుడిబండ : మండలంలోని కే కాతి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ముద్దలింగప్ప (వయస్సు 65) అనారోగ్యంతో మృతి చెందాడు విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సిడబ్ల్యూసి మెంబర్ నీలకంఠాపురం రఘువీరారెడ్డి ముద్దలింగప్ప కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. మృతదేహానికి నివాళులర్పించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కరికెర సుధాకర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మండలపల్లి నాగరాజు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు భూదిపల్లి నాగభూషణ్, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-రొళ్ల: మండల పరిధిలోని అలుపనపల్లి జిల్లా ఉన్నత పరిషత్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులు 100 రోజులు కార్యక్రమాన్ని ఉదయం 8 గంటలకు విద్యార్థుల యొక్క స్టడీ అవర్స్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రతి విద్యార్థి ఇష్టపడి చదివి పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణులై మంచి మార్కులు సాదించాలన్నారు. దాసప్పపాళ్యం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను శుక్రవారం ఎంఈఓ శ్రీధర్ ఆకస్మికంగా పాఠశాలను సందర్శించారు ఈ సందర్భంగా వారు పాఠశాలకు హాజరైన విద్యార్థులచే ప్రార్థన చేయించారు. అనంతరం విద్యార్థుల హాజరు మరియు ఉపాధ్యాయుల హాజరు రికార్డులను పరిశీలించారు. విద్యార్థులకు తగిన సూచనలు సలహాలు అందించారు.

ఘనంగా వాసవి మాత కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ

విశాలాంధ్ర-రొళ్ల: స్థానిక వాసవి మతా కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శుక్రవారం అమ్మవారి అత్మార్పణ దినోత్సవాన్ని ఆర్యవైశ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి హాజరు కాగ ఆర్యవైశ్యులు పూర్ణకుంభంతో అయన ను స్వాగతించారు. ఈసందర్భంగా జ్యోతి ప్రజ్వలనా చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి అత్మార్పణ దినోత్సవాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్టం అధికారికంగా ప్రకటంచిందని తెలిపారు.ఆర్యవైశ్యులు అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేసి బీద కుటుంబాలకు కార్పొరేషన్ రుణాలు అందించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో తెదేపా మండల కన్వీనర్ దాసిరెడ్డి టిఎన్టిఈసి రాష్ట్ర కార్యదర్శి బి.యస్ గురుమూర్తి,తెదేపా మండల కార్యదర్శి జి.కె ఈరన్న,మురళి స్కూల్ కరస్పాండెంట్ యోగానంద్,కాకి వైస్ సర్పంచ్ ఎల్కేపల్లి రాజు,పంచాయితీ యూనిట్ ఇంచార్జ్ మీ సేవ వేంకటేష్,ఆర్యవైశ్య సంఘం నాయకులు కుల పెద్దలు అధ్యక్షులు,వాసవి సంఘం కార్యవర్గ సభ్యులు ,నాయకులు పాల్గొన్నారు.

కెంచమాంబ దేవి ఉత్సవాల్లో మాజీ మంత్రి

విశాలాంధ్ర-అమరాపురం: మండల పరిధిలో ఉదుగూరు గ్రామంలో వెలసిన కుంచిటిగ సోమేనహళ్ళి జానకల్లు గోత్రానికి చెందిన ఆరాధ్య దైవం శ్రీ కెంచమాంబ దేవి పెద్ద జాత్ర ఉత్సవాలలో శుక్రవారం మాజీ మంత్రి సి డబ్ల్యూ సి సభ్యుడు రఘువీరారెడ్డి శుక్రవారంనిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచులు చంద్రశేఖర్ గౌడ్, ప్రకాష్, సిద్దేశ్వర గౌడ్, శివకుమార్ ,పుటేగౌడ్ తదితరులు మాజీ మంత్రిని శాలువాతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా దేవాలయ ప్రాంగణంలో వేద పండితులు గణపతి పూజ కలసస్థాపన జలాధివాసం క్షీరాదివాసం మహా మంగళహారతి వాస్తు హెూమం తదితర కార్యక్రమాలను నిర్వహించి కేంచమంభ దేవికి ప్రాణ ప్రతిష్ట, ధ్వజస్తంభం మృత్యుంజయ హెూమం నవగ్రహ హెూమం తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి విశేష పూజలను నిర్వహించారు. ఇందులో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు గురుమూర్తి, శ్రీనివాస్ రెడ్డి, నాగరాజు, శ్రీనివాస్, శివన్న, హనుమంతు, మహాలింగప్ప, రాజప్ప, తదితరులు పాల్గొన్నారు. విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని కూడా పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కేంచమాంబ సేవా సమితి సభ్యులు సిద్దేశ్వర్ గౌడ్, గోవర్ధన్, మూరండ్నప్ప శివకుమార్, వీర లింగప్ప, చంద్రశేఖర్ గౌడ్, ప్రకాష్ ,జి కుమార్, వీరలింగప్ప హనుమంతరాయప్ప తదితరులు పాల్గొన్నారు.

నూతన ఎంపీడీవోగా ఏభాస్కర్

విశాలాంధ్ర-శింగనమల: శింగనమల నూతన ఇన్చార్జి ఎంపీడీవోగా గుత్తి ఎంపీడీవో ఆఫీస్ లో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గా పని చేస్తున్న ఏ భాస్కర్ శుక్రవారంశింగనమల ఇంచార్జ్ ఎంపీడీవోగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఎంపీడీవోగా పనిచేసిన నిర్మల కుమారి శుక్రవారం పదవి విరమణ కావడంతో నూతన ఇంచార్జ్ ఎంపీడీవోగా ఏ భాస్కర్ పదవి బాధ్యతలు స్వీకరించారు.

కూరగాయల మార్కెట్ ఏర్పాటుపై మంత్రికి విజ్ఞప్తి

విశాలాంధ్ర-ఉరవకొండ: పట్టణంలో కూరగాయల మార్కెట్ ఏర్పాటుకు కృషి చేయాలని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ను పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్ తో పాటు పంచాయతీ వార్డు సభ్యులు, టిడిపి పార్టీ సీనియర్ నాయకులు ప్యారం కేశవానంద శుక్రవారం స్థానిక టిడిపి పార్టీ కార్యాలయంలో మంత్రిని కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మంత్రితో మాట్లాడుతూ ఉరవకొండ పట్టణంలో కూరగాయల మార్కెట్ లేక వ్యాపారస్తులు టవర్ క్లాక్సర్కిల్ నందు మెయిన్ రోడ్డుకు ఇరువైపుల వ్యాపారం చేస్తున్నారని దీనివల్ల వాహన రాకపోకలకు ఇబ్బందికరంగా ఉందని లత్తవరం రోడ్డుకు గల చికెన్ మార్కెట్ కు సమీపంలో బయలు స్థలం ఉన్నందున కూరగాయల మార్కెట్ ను అక్కడ ఏర్పాటు చేయడానికి అవకాశం ఉందని తెలిపారు. దీనిపై మంత్రి కూడా సానుకూలంగా స్పందించారని వీలైనంత త్వరగా సరైన స్కెచ్ రెడీ చేయాలని కార్యదర్శిని ఆదేశించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు కట్టుబడి ఖలందర్, వార్డు సభ్యులు వేల్పుల వాసు, నిరంజన్ గౌడ్, మీనుగ రామాంజనేయులు, చేజాల ప్రభాకర్, మీనుగా రవి, శ్రీనివాసులు, రమేష్, బుడబుక్కల గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

సమానత్వం కోసం పోరాటం

విశాలాంధ్ర- బత్తలపల్లి: బత్తలపల్లి మండలం వెంకటగారి పల్లి గ్రామం నందలి ఎస్సీ కాలనీలో ఉన్న ఆర్డిటి స్కూల్ నందు ఈరోజు పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. ఇందుకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన బత్తలపల్లి మండల తాసిల్దార్ స్వర్ణలత మాట్లాడుతూ ఎటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకు రాగలరని, గ్రామంలో ఎటువంటి పోట్లాటలకు వెళ్లకుండా సామరస్యంగా ఉండాలని తెలిపారు. పౌరహక్కుల సమానత్వం గురించి ఆవిడ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ స్వర్ణలత, స్టేషన్ హౌస్ ఆఫీసర్ సోమశేఖర్ గారు, విస్తరణ అధికారి పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ కిష్టప్ప గారు, సచివాలయం సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా అక్కదేవతల ఎలవగంప

విశాలాంధ్ర-ఓ డి సి రూరల్: మండల పరిధిలోని బోయపల్లి గ్రామంలో శ్రీ అక్కదేవతల ఎలవగంప కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు, పూజారి గంగులమ్మ ఇంటిలో అక్కదేవతల కలిశాల పూజ నిర్వహించి, అనంతరం ఉరుములు వాయిద్యాలతో ఊరేగింపుగా అక్కదేవతల గుడి వద్దకు భక్తులు చేరుకున్నారు, ప్రతి ఇంటి నుంచి పసుపు,కుంకుమ, గాజులు, పూలు,పూజ సామాగ్రి తీసుకెళ్లి అక్కదేవతల ప్రతిమలుగా ఏడు మంది చిన్నారులకు వళ్ళు నింపే కార్యక్రమాన్ని భక్తులు ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో గ్రామస్తులు భక్తులు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

బీసీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర-కొత్తచెరువు: బిసి, ఈబీసీ,కాపు, కమ్మ,రెడ్డి, ఆర్యవైశ్య కార్పొరేషన్లు వెల్ఫేర్ డెవలప్మెంట్ ద్వారా జనరిక్ మెడికల్ స్టోర్ కు రుణాల కోసం అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలని. ఎంపీడీవో నటరాజు తెలిపారు. మండల వ్యాప్తంగా 46 యూనిట్లు మంజూరు అయినాయని ఫిబ్రవరి 7వ తేదీ లోపల ఆయా సచివాలయాల్లో ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలన్నారు. బీసీ ఈ బీసీ వారికి 21 సంవత్సరం నుండి 60 సంవత్సరం వరకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. కాపు కార్పొరేషన్ కి 21 నుండి 50 సంవత్సరాల వరకు. వీటికి దరఖాస్తు చేసుకోవాలన్నారు. 50% బ్యాంకు సబ్సిడీతో వీటిని అందజేయడం జరుగుతుందన్నారు.